ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.10.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూఢిల్లీలో జరిగిన మొట్టమొదటి బిమ్స్ టెక్ హోంమంత్రుల సమావేశం 'ఢిల్లీ డిక్లరేషన్' ఆమోదంతో ముగిసింది.

2. భారత్-అమెరికా దేశాల మధ్య వాణిజ్య చర్చలు సరైన దిశలో సాగుతున్నాయని, త్వరలోనే ఒక ఒప్పందం కుదిరే అవకాశం ఉందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు.

3. కేంద్ర సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ తన మంత్రి పదవికి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

4. భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య ఈరోజు హైదరాబాద్‌లో నాల్గవ టి-20 అంతర్జాతీయ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమవుతుంది.

**BIMSTEC - DELHI DECLARATION**

న్యూఢిల్లీలో జరిగిన మొట్టమొదటి బిమ్స్ టెక్ హోంమంత్రుల సమావేశం 'ఢిల్లీ డిక్లరేషన్' ఆమోదంతో ముగిసింది. ఉగ్రవాదం, హింసాత్మక తీవ్రవాదాన్ని సరిహద్దు ఉగ్రవాదంతో సహా అన్ని ఉగ్రవాద రూపాలు, ప్రకటనలను బిమ్స్‌టెక్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టానికి అనుగుణంగా ఉగ్రవాదాన్ని నిరోధించడానికి, ఎదుర్కోవడానికి, సమూలంగా అణచివేయాలని సంయుక్తంగా ఈ ప్రకటనలో తెలిపారు. అనుసంధానమైన, సురక్షితమైన, స్థిరమైన, అభివృద్ధి చెందిన, సంపన్నమైన బిమ్స్‌టెక్

ప్రాంతాన్ని సాకారం చేయడానికి ప్రాంతీయ సహకారాన్ని బలోపేతం చేయాలనే నిబద్ధతను పునరుద్ఘాటించారు. సభ్య దేశాలలో ఉగ్రవాద దాడి బాధితులు, వారి కుటుంబాలు, ప్రభావిత రాష్ట్రాల ప్రభుత్వాలకు ప్రగాఢ సానుభూతిని, సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. దేశీయ, అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా బాధ్యులైన వారిని చట్టం ముందు నిలపాలని పిలుపునిచ్చారు. మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు, మనీలాండరింగ్ నిరోధక రంగాలలో కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాలని ఢిల్లీ డిక్లరేషన్ కోరింది.

NSD

**JAISHANKAR - INDIA-US**

భారత్-అమెరికా దేశాల మధ్య వాణిజ్య చర్చలు సరైన దిశలో సాగుతున్నాయని, త్వరలోనే ఒక ఒప్పందం కుదిరే అవకాశం ఉందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో జైశంకర్ మాట్లాడుతూ... ఇరు దేశాల వాణిజ్య మంత్రులు దీనిపై పనిచేస్తున్నారని, చర్చలు ముగింపు దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. అమెరికాతో భారత్‌కు బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉందని స్పష్టం చేశారు. చైనా విషయానికి వస్తే, సరిహద్దు ప్రాంతాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగితే ద్వైపాక్షిక సంబంధాలపై తీవ్ర ప్రభావం పడుతుందని జైశంకర్ అన్నారు. సరిహద్దుల్లో పరిస్థితులు సద్దుమనుగుతున్నందున సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని తెలిపారు. అయితే, భారత్-చైనా మధ్య వాణిజ్య సమతుల్యత పూర్తిగా లోపించిందని, చైనాలో తమకు సమాన అవకాశాలు లభించడం లేదని తెలిపారు. రష్యా నుంచి కొనుగోలు చేస్తున్న ఏ వస్తువులోనూ చైనా సాంకేతికత ఉందనే అనుమానానికి కూడా తావులేదన్నారు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యా ఆసియా వైపు ఎక్కువగా మొగ్గు చూపుతోందని, రష్యాకు బహుళ ప్రత్యామ్నాయాలు ఉండటం భారత్‌కు, ప్రపంచానికి కూడా ఎంతో ప్రయోజనకరమని డాక్టర్ జైశంకర్ అభిప్రాయపడ్డారు.

NSD

**GOVT- PADDY SEASON**

ప్రస్తుత వరి కోతల సీజన్‌లో పంట వ్యర్థాల నిర్వహణను మిషన్ మోడ్‌లో అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లీలో ఉన్నత స్థాయి అంతర మంత్రిత్వ శాఖల సమీక్షా సమావేశా న్ని నిర్వహించింది. వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ సంయుక్తంగా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ... ప్రస్తుతం వరి కోతలు జరుగుతున్నాయని, రైతులు తదుపరి పంటను సాగు చేయడానికి ఆసక్తిగా ఉన్నారని పేర్కొన్నారు. రైతులకు సులభమైన, అందుబాటులో ఉండే, ప్రత్యామ్నాయాలను అందించాలని చెప్పారు. పంట వ్యర్థాలను కాల్చకుండా నివారించడం మాత్రమే కాకుండా, రైతులు వ్యర్థాలను దహనం చేయవలసిన అవసరాన్ని పూర్తిగా తొలగించే వ్యవస్థను అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మరోవైపు, పంట వ్యర్థాల దహన సంస్కృతులను అరికట్టడానికి క్షేత్రస్థాయి పర్యవేక్షణ, చట్టపరమైన చర్యలను మరింత తీవ్రతరం చేయాలని పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ చెప్పారు.

NSD

**REV MURUGAN - RESIGN**

కేంద్ర సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ మంత్రి పదవికి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాసిన లేఖలో, దినసరి కూలీల కుటుంబం నుండి వచ్చి ఆయన మంత్రివర్గంలో సేవ చేయడం తన జీవితంలో గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. రాబోయే 2029 లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా తమిళనాడులో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి పూర్తి సమయం కేటాయించాలని, పార్టీ కార్యకర్తలతో కలిసి క్షేత్రస్థాయిలో పనిచేయాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు.

NSD

**PREZ- ANDHRA PRADESH**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రేపు విజయవాడలో కేంద్ర గ్రామీణాభివృద్ధి

మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'జాతీయ సరస్ మేళా'లో ముర్ము పాల్గొంటారు.

NSD

**PREZ- JUDGE APPOINTMENT**

మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా ఇద్దరు జ్యుడీషియల్ అధికారులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తితో సంప్రదింపులు జరిపిన తర్వాతే ఈ నియామకాలు చేపట్టినట్లు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీని ప్రకారం ధర్మలింగం లింగేశ్వరన్, బలదండాయుధం కార్తికేయన్ మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు.

NSD

**BIHAR - BOAT TRAGEDY**

బీహార్‌లోని వైశాలి జిల్లా, రాఘోపూర్ దియారా ప్రాంతంలో గంగా నదిలో పడవ బోల్తా పడిన ఘటనలో 13 మంది మరణించారు. రాఘోపూర్ వద్ద జరిగిన ఈ ప్రమాదంలో పదమూడు మంది మరణించగా, ఆరుగురిని రక్షించినట్లు వైశాలి జిల్లా మేజిస్ట్రేట్ వర్షా సింగ్ తెలిపారు. మృతిచెందిన వారిలో పడవలో ప్రయాణిస్తున్న చిన్నారులే ఎక్కువగా ఉన్నారు. పడవలో సుమారు 15 నుండి 20 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. మరో ఏడుగురిని మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ పడవ ప్రమాదంలో ప్రాణనష్టం పట్ల ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయల చొప్పున, గాయపడిన వారికి యాభై వేల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. అలాగే, బీహార్ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి కూడా ఈ ఘటనపై సంతాపం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయల చొప్పున పరిహారం ప్రకటించారు.

NSD

**SONOWAL-SHIPPING**

దేశీయ నౌకా నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించడానికి జాతీయ నౌకా నిర్మాణ మిషన్ కింద రెండు ప్రత్యేక పరపతి నష్ట బీమా ఉత్పత్తుల  ను కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రకటించారు. ముంబైలో జరిగిన మారిటైమ్ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశంలో ఈ విషయాలు వెల్లడించారు. ఎగుమతి, దేశీయ ప్రాజెక్ట్ లను రక్షించడానికి ఈ పాలసీలు దోహదపడతాయని తెలిపారు. నౌకా నిర్మాణం సుదీర్ఘ ప్రక్రియ అని, ఆలస్యమైన చెల్లింపుల భయం లేకుండా షిప్‌యార్డ్ లు ప్రపంచ స్థాయి నౌకలను నిర్మించేలా ప్రభుత్వం భద్రతా వలయం కల్పిస్తోందన్నారు.

NSD

**CRICKET - 4TH T20I**

భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య ఈరోజు హైదరాబాద్‌లో నాల్గవ టి-20 అంతర్జాతీయ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమవుతుంది. గత ఆదివారం ఇండోర్‌లో జరిగిన మూడో టి-20 మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై 14 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది.

NSD

**IMD WEATHER**

తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, జమ్ముకశ్మీర్, లడఖ్, గిల్గిత్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్ ప్రాంతాలలో రేపు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే  అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, పశ్చిమ రాజస్థాన్‌లలో ఉరుములతో కూడిన వర్షాలు, వడగళ్ల వాన పడే అవకాశం ఉందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, విదర్భ, కేరళ, మాహే, కర్ణాటకలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులే నెలకొనే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు, తీర ప్రాంత కర్ణాటక, కొంకణ్, గోవా ప్రాంతాలలో వేడిగా, ఉక్కబోతతో కూడిన వాతావరణం ఉంటుందని ఐఎమ్‌డి వెల్లడించింది.

NSD

**PIYUSH GOYAL BILATERAL**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ న్యూఢిల్లీలో చెక్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు, పరిశ్రమలు, వాణిజ్య మంత్రి కరెల్ హవ్లిచెక్‌తో నిన్న సమావేశమయ్యారు. ద్వైపాక్షిక వాణిజ్యం,

పెట్టుబడులను బలోపేతం చేయడానికి, సంయుక్త తయారీ, పారిశ్రామిక భాగస్వామ్యాలను ప్రోత్సహించడానికి గల మార్గాలపై తాము చర్చించినట్లు పియూష్ గోయల్ తెలిపారు. రైల్వేలు, మొబిలిటీ, రక్షణ, అధునాతన సాంకేతికతల రంగాలలో సహకారాన్ని విస్తరించడంపై కూడా ఇరువురు నేతలు చర్చలు జరిపారు. ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో, భారత్-ఇయు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా కొత్త అవకాశాలను సృష్టించడంలో పరిశ్రమల మధ్య పరస్పర సహకారం ఎంతో కీలకమని ఇరుపక్షాలు అభిప్రాయపడ్డాయి.

NSD

**SHUKLA MP-I 14.10.2026**

**BIMSTEC - DELHI DECLARATION**

The First BIMSTEC Home Ministers' Meeting concluded in New Delhi with adoption of Delhi Declaration. In the declaration, the BIMSTEC Nations have strongly condemned terrorism and violent extremism in all its forms and manifestations including cross-border terrorism. In the declaration, the BIMSTEC nations reiterated their determination to prevent, combat and eliminate terrorism and violent extremism conducive to terrorism in a comprehensive and sustained manner, in accordance with the UN Charter and international law. They also reaffirmed commitment to strengthening regional cooperation under BIMSTEC for realizing a connected, secure, resilient, developed and prosperous BIMSTEC region. They also expressed deepest condolences and solidarity with the victims of terrorist attacks in Member States and their families, and with the Governments of the affected States. The nations called for those responsible to be brought to justice in accordance with applicable domestic and international law. The Delhi Declaration also called for effective implementation of the finalized Plans of Action in areas of Human Trafficking, Narcotic Drugs and Precursor Chemicals and Anti-Money Laundering as well as finalisation of the Plan of Action by the Sub-Group on Cooperation in Countering Radicalization and Terrorism. It also called for effective implementation of the BIMSTEC Convention on Mutual Legal Assistance in Criminal Matters, which was signed in March 2022 at 5th BIMSTEC Summit in Colombo. The BIMSTEC nations also reaffirmed the principle that cooperation within the BIMSTEC in security sector is based on respect for the principle of sovereign equality, territorial integrity, political independence, non-

interference in internal affairs, non-aggression, peaceful co-existence and mutual respect.

**CB/SHIVANG/ANAND/0450**

**SHUKLA::SUMIT MP-I 14.10.2026**

**JAISHANKAR - INDIA-US**

External Affairs Minister S Jaishankar has said that India-US trade talks are heading in right direction and a deal is being ironed out currently. Speaking at the Bloomberg New Economy Forum in New Delhi, Dr Jaishankar informed that trade ministers of the two countries are working on it and both nations are pretty far advanced in the process of negotiations for the trade deal. Replying to a query, Dr Jaishankar emphasised that the US has repositioned itself and every country has to recalibrate and reset its relationship with the US. He highlighted that India has a strong Strategic Partnership with the US.

On China, the External Affairs Minister maintained that the bilateral relationship will have consequences if peace and tranquility in border areas is disturbed. He stated that the relationship is moving towards normalcy as the border areas are settling down. He noted that India and China have been able to restore peace and tranquility in border areas. Dr Jaishankar remarked that the trade balance between India and China is completely tilted and is extremely one sided. He said India is not getting a level playing field in China. Replying to another query on Russia, Dr Jaishankar clearly pointed out that India has never encountered a whiff of suggestion that anything India is procuring from Russia comes with Chinese tech. He opined that because of the Ukraine war, Russia has turned much more to Asia. He said that it is in India's interest, and the world's interest that Russia has multiple choices. He said India is a natural option in that regard.

**SUPARNA/MAIL/0445**

**SHUKLA MP-I 14.10.2026**

**BIHAR - BOAT TRAGEDY**

In Bihar, 13 people died when a boat capsized in the Raghopur Diara area of Vaishali district last night. Vaishali District Magistrate Varsha Singh told media persons that 13 people died, while six were rescued after the boat capsized in the Ganga river in Raghopur. Most of the deceased are minors who were travelling on the boat to attend a feast. Around 15 to 20 people were on board the boat. Seven others have been referred to

another hospital for better treatment. Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have expressed grief over the loss of lives in the boat tragedy. In a social media post, the Vice President extended his heartfelt condolences to the bereaved families and prayed for strength and courage for them to bear the irreparable loss. Prime Minister said, the loss of lives in the boat tragedy is deeply painful. Mr Modi also announces ex gratia of 2 lakh rupees to next of kin of each deceased and 50,000 rupees to each injured. Chief Minister Samrat Choudhary condoled the loss of life in the incident and announced an ex gratia of 4 lakh rupees to the kin of each deceased.

**CB/ANI/PTI/SAVITA PAREEK/0417**

**SANJIO::RZ EP-I 13.10.2026**
**SONOWAL-SHIPPING**

Union Minister of Ports, Shipping and Waterways, Sarbananda Sonowal today announced two specialized credit risk insurance products to support India's shipbuilding industry under the National Shipbuilding Mission. Addressing the 21st Maritime State Development Council - MSDC in Mumbai, Mr. Sonowal said the Shipbuilding Project Credit Risk Insurance Policy will cover export projects, while the Business Credit Shield Policy-Shipbuilders will protect domestic projects.

Stating that ship building is a massive, multi-year journey, Mr. Sonowal said the government will subsidise insurance premiums and provide direct support to insurers in case shipyards file claims. Emphasizing that the government wants shipyards to focus on building world-class vessels without the fear of delayed payments or sudden global market shifts holding them back, the minister said the government is stepping in to give them a real safety net.

Meanwhile, the Maritime India Vision 2030 and Maritime Amrit Kaal Vision 2047 was adopted by the MSDC Council in its first meeting after being recognised as a statutory consultative body under the Indian Ports Act, 2025. Emphasizing the significance of the meeting, Mr. Sonowal said the adoption of over 500 targets across ports, shipping, inland waterways, shipbuilding, green shipping and global collaboration will make India’s ports and shipping sector to become future-ready, competitive and aligned with global standards. Besides, states and State Maritime Boards were urged to prepare Port Master Plans for Other Than Major Ports aligned with these national targets, in line with the standardized template used by Major

Ports.

In a major step towards ease of doing business, the Council resolved that all ports shall integrate with the Maritime Single Window (MSW Sagar Setu) by March 2027, ensuring unified digital processes nationwide. The minister also launched the Ready Reckoner for Implementing 'One Nation One Port Process (ONOP)' initiative, Transparency of port tariffs through electronic publication was also mandated.

**<><><> C PRARTHNA, NISHA MOHAN RANEY/ MUMBAI/ MAIL/ 2044**

**SANJIO EP-I 13.10.2026**

**GOVT- PADDY SEASON**

The Government today held a high-level inter-ministerial review meeting in New Delhi to implement stubble management in mission mode during the current paddy harvesting season. The meeting was co- chaired by Agriculture Minister Shivraj Singh Chouhan and Environment Minister Bhupender Yadav. During the meeting, both Union Ministers emphasized that very little time remains between harvesting and Rabi sowing. They emphasised that the administrative machinery must therefore move beyond paperwork and work directly on the ground. Strict instructions were issued to ensure rigorous monitoring and practical solutions by holding immediate meetings with District Magistrates at the district level.

Speaking at the meeting, Mr Chouhan noted that paddy harvesting is currently underway and farmers are eager to sow the next crop. He said that farmers must be provided with easy, accessible, and affordable alternatives. He stated that the government's goal is not merely to prevent stubble burning but to develop a robust system that eliminates the need for farmers to burn stubble altogether, while also enabling them to reap benefits such as carbon credits through eco-friendly farming practices. Meanwhile, the Environment Minister emphasized the need to intensify ground-level monitoring and enforcement actions to curb stubble burning incidents. He called for special monitoring in key districts of Punjab including Sangrur, Tarn Taran, Amritsar, Patiala, and Gurdaspur and Haryana districts such as Kaithal, Karnal, Kurukshetra, Ambala, and Fatehabad to assess crop harvesting trends and forecast potential stubble burning events.

**<<<>>> SHIVANG/SUPARNA/ 2018**

**SANJIO EP-I 13.10.2026**
**PREZ- JUDGE APPOINTMENT**

President Droupadi Murmu has appointed two Judicial Officers as Additional Judges of the Madras High Court. The Ministry of Law and Justice said that the appointments have been made after consultation with the Chief Justice of India. Dharmalingam Lingeswaran and Balathandayutham Karthikeyan have been appointed as the additional judges of Madras High Court.

**SHIVANG/DIPENDRA/2020**

**SANJIO EP-I 13.10.2026**
**PREZ- ANDHRA PRADESH**

President Droupadi Murmu will be on a two-day visit to Andhra Pradesh starting from tomorrow. On Thursday, President Murmu will attend the National SARAS Mela, organised by the Union Ministry of Rural Development and the Government of Andhra Pradesh, in Vijayawada, Andhra Pradesh.

**<<<>>> PRIYA/2019**

**SANJIO EP-I 13.10.2026**
**REV MURUGAN - RESIGN**

Minister of State for Information and Broadcasting and Parliamentary Affairs, Dr L. Murugan has resigned from both his Ministry and membership of Rajya Sabha. In a letter to Prime Minister Narendra Modi, Dr Murugan said that from the son of daily wage labourers to serving in the Union Council of Ministers under his leadership, has been the greatest privilege of his life. Dr Murugan said that he wishes to return to the grassroots, stand with the party workers and dedicate full-time to strengthening the BJP in Tamil Nadu ahead of the 2029 Lok Sabha elections.

Dr Murugan said that during these five years in the Council of Ministers, he has witnessed at close quarters of Mr Modi's patience, compassion and extraordinary dedication. He said, everything he received from the party and from his leadership has deepened his sense of responsibility. Dr Murugan said that Prime Minister Modi dedication to India, Tamil Nadu and the BJP makes him feel that he must now give more of himself to the work that first brought him into public life. In the letter, Dr Murugan requested the Prime Minister to relieve him from his responsibilities as Minister of State and also permit him to relinquish his membership of the Rajya Sabha, so that he can dedicate full-time to

strengthening the party in Tamil Nadu.

<><>ANAND/DIPENDRA/1844

**SJA NP-I 13.10.2026**

**PIYUSH GOYAL BILATERAL**

Union Commerce and Industry Minister Piyush Goyal today met with the Vice Prime Minister and Minister of Industry and Trade of the Czech Republic Karel Havlíček in New Delhi. In a social media post, Mr Goyal said that they explored avenues to strengthen bilateral trade and investment, encourage joint manufacturing and industrial partnerships.They also discussed expanding cooperation in railways, mobility, defence and advanced technologies. Both sides reaffirmed the role of closer industry-to-industry collaboration in strengthening their economic partnership and unlocking new opportunities through the India-EU FTA.

**<><>NISHA/SHIVANG/2202HRS**

**SANJIO EP I 13.10.26**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall along with thunderstorms, gusty winds and lightning over Tamil Nadu, Puducherry, Karaikal, Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan, and Muzaffarabad tomorrow. The Met Department also predicted thunderstorms accompanied by hailstorm over Delhi, Haryana, Chandigarh, Himachal Pradesh, Punjab and West Rajasthan tomorrow. Similar conditions are likely to prevail over Andhra Pradesh, Odisha, Vidarbha, Kerala, Mahe, and South Interior Karnataka. The IMD also predicted hot and humid weather conditions over Coastal Karnataka, Konkan and Goa.

**<><> Bhanu/2052**

**SHUKLA MP-II 14.10.2026**

**CRICKET - 4TH T20I**

In Men's cricket, India will face West Indies in the fourth T20 International in Hyderabad today. The match will begin at 7 PM IST. India lead the five-match series 2-1 after defeating West Indies by 14 runs in third T20I in Indore last Sunday.

**NANDINI/NET/0531**